## 24 గంటల కరెంట్‌తోనే రైతుకు బతుకు



శాయంపేట, నవంబర్ 23 : కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంటుతోనె రైతుకు బతుకున్నది. లేకపోతే ఆగమైపోతరు. మూడు గంటల కరెంటుకు ఏమైతది. కేసీఆర్ సారు వచ్చినంక రైతుకు పండుగచ్చింది. అన్ని మంచిగ చేత్తాండు. ఇంతకు మునుపు ఏం గోస పడేటోళ్లం. గతంల రాత్రి పోయి పొలాల కాడ పండాల్సి వచ్చేది. కరెంటు ఎప్పుడు వత్తదో తెల్వదు. ఇప్పుడు అదంత ఏమన్న ఉన్నదా. పగలే పొలానికి నీళ్లు పెట్టుకుంటున్నం. మంచిగ నీళ్లు పారుతున్నయి. మూడు గంటల కరెంటుతో రైతులకు కష్టాలు వస్తయ్. మళ్లీ పాత రోజులు వత్తే వ్యవసాయం ఏం చేస్తం. కేసీఆర్ సారు కరెంట్ ఇంత మంచిగిత్తడని అనుకోలేదు. ఇదే మాకు కావాలి.

**- వావిల్ల రమేశ్, రైతు, పెద్దకోడెపాక, శాయంపేట.**

## ధరణితో భూములు జేబులో ఉన్నట్టే..




శాయంపేట, నవంబర్ 23 : ధరణి పోర్టల్ వచ్చినంక భూములు పోతయన్న భయం రైతుల్లో లేదు. మా భూములు మా జేబులో ఉన్నట్టే అన్న ధైర్యం రైతుల్లో ఉన్నది. ధరణి పోర్టల్‌లో భూ వివరాలు ఉన్నాక ఎవరు మార్చే అవకాశం లేదు. మళ్లీ మార్చుకోవాలంటే రైతు చేతి వేలిముద్రతోనే జరుగుతుంది. ఇది రైతుకు కేసీఆర్ ఇచ్చిన భరోసా. గతంలో భూముల పట్టాలో ఒకరి పేరు, కాస్తులో ఒకరు ఇలా కష్టాలు పడ్డారు. అధికారుల చుట్టూ తిరిగి విసిగిపోవాల్సి వచ్చేది. కానీ కేసీఆర్ వచ్చినంక ధరణి పోర్టల్‌ను తీసుకురావడం సంతోషంగా ఉన్నది. ధరణి తీసేస్తే మళ్ళీ పాత రోజులు వత్తే భూములపై ఆందోళనలు వస్తయ్. ఎప్పటికీ ధరణి ఉండాల్సిందే.

**- మాదారం వెంకట్రావు, రైతు, రాజుపల్లి, శాయంపేట.**



# కాంగ్రెస్‌ను నమ్మితే గల్లీకో వసూల్ రాజా..

- దొంగలను నమ్మి మోసపోవద్దు
- 3 తర్వాత ఆ పార్టీ దుకాణం బంద్
- సీఎం కేసీఆర్‌తోనే ప్రజల సంక్షేమం
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి



మాడల్ ఈవీఎంతో ప్రచారం చేస్తున్న భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, నవంబర్ 23 : 'డిసెంబర్ 3 తరువాత తానే గెలుస్తానని, పర్సంటేజీలు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుడు ఇప్పటి నుంచే వసూళ్లు చేస్తున్నడట.. ఓటుకు నోటు, బియ్యం దొంగలైన వారి మాటలు నమ్మితే భూపాలపల్లిలో గల్లీకో వసూల్ రాజా పుట్టకొస్తడు' అని ఎమ్మెల్యే, భూపాలపల్లి బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, 21వ వార్డు కౌన్సిలర్, 22వ వార్డు ఇన్‌చార్జి జక్కం రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం హనుమాన్‌నగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అమీర్‌తో కలిసి ఎమ్మెల్యే గండ్ర ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ 15ఏండ్ల కిందట, నేటి భూపాలపల్లికి తేడా గమనించాలని ప్రజలను కోరారు. గతంలో హనుమకొండ నుంచి భూపాలపల్లికి రావాలంటే 3 గంటలు పట్టేదని, ఇక్కడికి ఎవ్వరు రావడానికి ఇష్టపడే వారు కాదన్నారు. 2009లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత నాటి కేంద్ర మంత్రితో మాట్లాడి భూపాలపల్లికి జాతీయ రహదారి తీసుకొచ్చానన్నారు. ఇప్పుడు వాహనాలు 80 స్పీడ్‌తో పోతున్నాయని, బీఆర్‌ఎస్‌కు మరోసారి ఓటేస్తే 120 స్పీడ్‌తో వెళ్తాయన్నారు. భూపాలపల్లిలో తానే గెలుస్తానని కాంగ్రెస్ నాయకుడు పగటి కళలు కంటున్నాడని, ఇక్కడ ముమ్మాటికీ గులాబీ జెండానే ఎగురుతుందన్నారు. మూడోసారి తానే ఎమ్మెల్యేనని, హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అన్నారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ సీఎం అవడం ఎంతో అవసరమన్నారు. ఈనెల 30న కారు గుర్తుకు ఓటు వేస్తే ప్రతిపక్షాల ఫీజులు పగిలిపోవాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని సెంట్రింగ్ అసోసియేషన్, లాయర్ల సంఘం నాయకులు బీఆర్‌ఎస్‌కే మద్దతిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. తాను గెలిచిన వెంటనే చిరు వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తానని, అలాగే మైనింగ్‌తో పాటు ఇంజినీరింగ్‌కు సంబందించిన అన్ని గ్రూపులతో కూడిన ఇంజినీరింగ్ కళాశాలను తీసుకొస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పట్టణంలో గ్రీనరీ, కమర్షియల్, ఇండస్ట్రీయల్ వంటి జోన్లు ఎక్కడెక్కడ ఉండాలనే మాస్టర్ ప్లాన్‌తో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ, భూపాలపల్లి నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. తెలంగాణ సంపదను కొల్లగొడుతున్న కాంగ్రెస్, బీజేపీకి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. ప్రచారంలో సెగ్గం వెంకటరాణి, కొత్త హరిబాబు, బుర్ర రమేష్, మేకల సంపత్ కుమార్, రాజేశ్‌నాయక్, ఎనగంటి మల్లారెడ్డి, కటుకోజ్వుల రాజు, మోకిడి అశోక్, బుర్ర సదానందం, పెరుమాండ్ల చంద్రమౌలి, బుర్ర కుమార స్వామి, పైడిపెల్లి రమేశ్, బుర్ర అశోక్, పులి రాజు, శేషాల వెంకన్న, రడపాక రమేశ్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా జోరుగా ప్రచారం

- ఇంటింటికీ వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ
- గండ్రను గెలిపించాలని వినతి

కృష్ణకాలనీ, నవంబర్ 23 : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. గురువారం మున్సిపాలిటీలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 12వ వార్డులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్‌నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీధ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 11, 14 వార్డుల్లోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, జంగేడులో ఆ వార్డు కౌన్సిలర్లు బానోత్ రజితా జుమ్ములాల్, ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, 3, 4, 18, 19, 30, 20, 24, 25, 26వ వార్డుల్లోని సీఆర్‌నగర్, రాజీవ్‌నగర్‌కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీనగర్, రెడ్డికాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, టీ-2 క్వార్టర్స్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదానారాయణ, నాగుల శిరీషాదేవేందర్‌రెడ్డి, మాడ కమలాలక్ష్మారెడ్డి, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికాశ్రీనివాస్, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. అలాగే 5,6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6 వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికాశ్రీనివాస్, 7వ వార్డు సీ-2 క్వార్టర్స్‌లో ఇన్‌చార్జి రత్నం సమ్మిరెడ్డి, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మెన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15, 28 వార్డుల్లోని కాకతీయ కాల నీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓ టేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బండారి సంపూర్ణారవి, కమల, ఇర్ఫాన్, వజ్రమణి, దుర్గం అశోక్, రంజి త్, సింగనవేణి చిరంజీవి యాదవ్, కవ్వంపెల్లి శేఖర్, గం డి శ్రీనివాస్, పెసరు నాగరాజు, రేణుకుంట్ల రాజేందర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి, మేనం రాజేందర్ పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : జంగేడులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ పూలమ్మ



శాయంపేట : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

### శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దకోడెపాకలో ఎంపీటీసీ వావిలాల వేణుగోపాల్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు అమ్మ అశోక్, గ్రామ నాయకులు గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మరోసారి గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ఓటర్లకు చెప్పారు. మళ్ళీ కేసీఆర్ రావాలంటే కారు గుర్తుకు ఓటేసి సంక్షేమాన్ని కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్, తిరుపతి, నాయకులు పాల్గొన్నారు



కొప్పులలో హోం ఓటింగ్ నిర్వహిస్తున్న అధికారులు

## ప్రారంభమైన హోం ఓటింగ్

శాయంపేట, నవంబర్ 23 : మండలంలోని కొప్పుల గ్రామంలోఎన్నికల కమిషన్ నూతనంగా చేపట్టిన హోం ఓటింగ్‌ను గురువారం ప్రారంభించారు. ఈసారి 80 ఏండ్లకు పైబడి, నలభై శాతం దివ్యాంగులైన వారికి ఇంటి వద్దనే ఓటింగ్ సౌకర్యం కల్పించారు. ఈ క్రమంలో మండలంలోని 16 మందికి ఇంటివద్దనే ఓటు వేసేందుకు ఈసీ అనుమతిచ్చింది. గోరికొత్తపల్లి తహసీల్దార్, రేగొండ ఎంపీడీవో సురేందర్, శాయంపేట తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో కృష్ణమూర్తి, పీఓ, ఏపీవోలు కొప్పులలో ఓటరు ఇంటికి వెళ్లారు. అయితే పూర్తిగా లేవలేని స్థితిలో ఉండటంతో అధికారులు ఓటరు డిక్లరేషన్, కంపానియన్ డిక్లరేషన్ తీసుకోగా, కొడుకు రహస్య పద్ధతిలో ఓటు వేశారు. అధికారులు బాక్సును సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు.

## గండ్ర దంపతులపై విమర్శలు మానుకోవాలి

శాయంపేట, నవంబర్ 23 : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకోవాలని పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి హెచ్చరించారు. మండలంలోని మైలారంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గండ్ర మచ్చలేని నాయకుడని, పార్టీలో ఉండి అనేక పదవులు అనుభవించిన వారు స్వార్థం కోసం కాంగ్రెస్‌లో చేరి గండ్ర దంపతుల మీద, బీఆర్‌ఎస్ నాయకులపై ఇష్టారాజ్యంగా మాట్లాడటం సరి కాదన్నారు. గండ్ర భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో దూదిపాల తిరుపతిరెడ్డి, అరికిల్ల ప్రసాద్, గడిపె విజయ్, చల్ల నరసింహారెడ్డి, మస్కె సుమన్, నూనె కిరణ్, దూదిపాల మోహన్ రెడ్డి, చల్ల మహిపాల్ రెడ్డి, జూపాక సందీప్, కొమురయ్య పాల్గొన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలి

శాయంపేట, నవంబర్ 23 : ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి జిల్లా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి, డీఆర్‌డీవో పురుషోత్తం అన్నారు. మండలంలోని కొప్పులలో మండలానికి కేటాయించిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వాహనాన్ని గురువారం తనిఖీ చేశారు. పరికరాల పనితీరును ఆయన తనిఖీ చేశారు. ఎలాంటి సమస్యలు రాకుండా పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఆయన వెంట మండల ఎంసీసీ అధికారులు సుభాషిణి, కృష్ణమూర్తి తదితరులున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా రాజు

శాయంపేట, నవంబర్ 23 : మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన బగ్గి రాజును జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు గురువారం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యాం యాదవ్ నియమాక పత్రాన్ని శాయంపేటలో అందజేశారు. తన నియమానికి సహకరించిన ఆర్ కృష్ణయ్య, పులి శ్రీనివాస్‌గౌడ్, పూజారి సాంబయ్య, మేరుగు శివానంద్, మాచర్ల సదానందంకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎద్దు పొడిచి రైతు దుర్మరణం

శాయంపేట, నవంబర్ 23 : ఎద్దు పొడిచి రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కొప్పులలో జరిగింది. గురువారం స్థానిక ఎస్సై దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నన్నెబోయిన ఐలయ్య (40) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈనెల 21న తనకున్న ఎడ్లకు నీళ్లు పెడుతుండగా ఎద్దు బెదిరిపోయి ఐలయ్యని పొడిచింది. దీంతో ఐలయ్య తల లోపలి భాగంలో బలమైన దెబ్బ తగిలింది. కొంత సమయానికి తలనొప్పి రావడంతో అదేరోజు ఆయనను భార్య లక్ష్మి వరంగల్ ఎంజీఎంకు తరలించింది. చికిత్స పొందుతూ ఐలయ్య మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు